News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :165 | ఖమ్మం | శుక్రవారం, ఆగస్టు 2, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు



ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. వర్గీకరణ సమర్థనీయమని పేర్కొంటూ దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, వర్గీకరణ అవసరమని జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పు వెలువరించింది. షెడ్యూల్డ్

వివరాలు 2లో..

## కొత్త రేషన్ కార్డులకు
# గ్రీన్ సిగ్నల్
### తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు..

- రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర కేబినెట్
- ఉత్తమ్ అధ్యక్షతన కొత్త రేషన్ కార్డులపై కేబినెట్ సబ్ కమిటీ
- రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు విడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం



సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణ మంత్రి వర్గ సమవేశం గురువారం ఆగస్టు 1, 2024న అసెంబ్లీ సెంట్రల్ హాల్ లో జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. అసెంబ్లీలో సమావేశాలు మరో రెండు రోజులు ఉన్న క్రమంలో కేబినెట్ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు కేబినెట్ లో నిర్ణయించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో సబ్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ధరణి పోర్టల్ ను భూమాతకు మార్చాలని నిర్ణయించారు. వయనాడ్ బాధితులకు సంతాపం తెలిపారు. వయనాడ్ బాధితులకు సాయం చేయాలని నిర్ణయించారు. గౌరెల్లి ప్రాజెక్టును పూర్తి చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు పూర్తియితే 2లక్షల ఎకరాలుసాగులోకి వస్తాయి. అదేవిధంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీ రీఓపెన్ కు మంత్రి వర్గం నిర్ణయించింది. మూసీ ప్రక్షాళన చేయాలని ఇందుకోసం నిధులు కేటాయించింది. హైదరాబాద్ నగరానికి మల్లన్న సాగర్ నీటిని తరలించేందుకు ప్రభుత్వం సిద్దమైంది. హుస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లకు తరలించేందుకు కేబినెట నిర్ణయించింది. 15 టీఎంసీల నీటిలో 5 టీఎంసీలు హైదరాబాద్ తాగునీరు, 10 టీఎంసీలు, మూసీ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చెరువులు నింపేందుకు నిర్ణయించారు. క్రీడాకారులు బాక్సర్ నిఖత్ జరీన్ , సిరాజ్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ లో నిర్ణయించారు. ఈషాసింగ్, నిఖత్ జరీన్, సిరాజ్ లకు హైదరాబాద్ ల 600 గజాల ఇంటిస్థలాన్ని కేటాయించింది.

## ఇలాంటి సమయంలో దేశమంతా వయనాడ్‌కు అండగా నిలబడాలి

- వయనాడ్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ
- నా తండ్రి చనిపోయినప్పుడు ఎంత బాధపడ్డానో ఇప్పుడూ అలాగే ఉందని వ్యాఖ్య
- ఈ విషాదాన్ని చూసి ప్రతిఒక్కరూ బాధపడుతున్నారని వ్యాఖ్య
- ఇక్కడి పరిస్థితులను పరిశీలించేందుకే వచ్చానన్న రాహుల్ గాంధీ



సీకే న్యూస్ హైదరాబాద్ : వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిన ప్రాంతాల్లో, వరద ప్రభావిత ప్రాంతాల్లో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన తండ్రి చనిపోయినప్పుడు ఎంతగా బాధపడ్డానో ఇప్పుడు అంత బాధపడుతున్నానన్నారు. బాధితులకు అండగా ఉండేందుకే ఇక్కడకు వచ్చామన్నారు. తానొక్కడినే కాదని... ఈ విషాదాన్ని చూసి ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారన్నారు. ఇది హృదయాన్ని

వివరాలు 2లో..


## జులై జీఎస్టీ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్లు



- ఏడాది ప్రాతిపదికన 10.3 శాతం పెరుగుదల
- జూన్ నెలలో తగ్గిన జీఎస్టీ వసూళ్లు
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోరూ.6.56 లక్షల కోట్లకు చేరిన వసూళ్లు

వివరాలు 2లో..

## నేడు అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం



సీకే న్యూస్ హైదరాబాద్ :మేనిఫెస్టోలో చెప్పినవన్నీ చేస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రేపు అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు విడివిడిగా ఇస్తామన్నారు. రేషన్

వివరాలు 2లో..

## ప్రకృతి విపత్తును రాజకీయం చేయొద్దు




- వయనాడ్ వరదలకు రాహుల్ బాధ్యుడా..?
- వరుస రైలు ప్రమాదలకు, వందల సంఖ్యలో మరణాలకు బాధ్యులెవరు
- వాటికి బాధ్యత వహిస్తూ మోదీ, అశ్విన్ శ్రీ వైష్ణవ్ రాజీనామా చేయాలి

వివరాలు 2లో..

## అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన :
# పోలీస్ వ్యాన్‌లో తరలింపు

సీకే న్యూస్ హైదరాబాద్ : అసెంబ్లీ ఆవరణలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను.. పోలీస్ వ్యాన్ లో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు తరలించారు పోలీసులు. అసెంబ్లీ ఆవరణలో ఆందోళనలకు పర్మిషన్ లేదని పదే పదే పోలీసులు, మార్షల్స్ స్పష్టం చేసినా.. వారి మాటలను పట్టించుకోకుండా ఆందోళన చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే. ఈ క్రమంలోనే పోలీసులు చర్యలు తీసుకున్నారు. కేటీఆర్, హరీశ్ రావుతో సహా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను పార్టీ ఆఫీసుకు.. పోలీస్ వ్యాన్ లో తరలించారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విషయంలో నిరసన వ్యక్తం చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. బీఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి కించపరిచారంటూ అసెంబ్లీలో ఆ పార్టీ నాయకులు నిరసనకు దిగారు.



## ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకటరెడ్డిపై ఏసీబీ విచారణ



- వైసీపీ హయాంలో మైనింగ్ అక్రమాలు జరిగాయంటున్న కూటమి ప్రభుత్వం
- వెంకటరెడ్డిపై ఇప్పటికే శాఖాపరమైన విచారణ
- నివేదికను ఏసీబీకి పంపిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇటీవల బదిలీ చేయగానే హైదరాబాద్ వెళ్లిపోయిన వెంకటరెడ్డి!

వివరాలు 2లో..

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం



- ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పు... ఏపీ సీఎం చంద్రబాబు ఏమన్నారంటే...!
- ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సబబేనన్న సుప్రీంకోర్టు
- గతంలోనే తాను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా వర్గీకరణ చేశానన్న చంద్రబాబు
- సుప్రీంకోర్టు కూడా రిజర్వేషన్ల వర్గీకరణను ధృవీకరించిందని వెల్లడి

వివరాలు 2లో..

## జగన్ ను కలిసిన వైసీపీ కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు...

- తాడేపల్లిలో జగన్ కార్యాలయంలో సందడి
- భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు
- అందరినీ కలిసి ఉత్సాహంగా మాట్లాడిన జగన్

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ జాతీయ అధ్యక్షుడు జగన్ ను నేడు విశాఖపట్నంకు చెందిన వైసీపీ కార్పొరేటర్లు, పార్టీ నేతలు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైసీపీ కార్యకర్తలు కలిశారు. దాంతో తాడేపల్లిలోని ఆయన కార్యాలయం కోలాహలంగా మారింది. వైజాగ్ వైసీపీ



వివరాలు 2లో..

# పేదరిక నిర్మూలన కొరకు కృషి చేస్తాను

- మొదటి పేజీ తరువాయి
అందజేయడం జరిగింది, గత జూలై మాసంలో ఒకేసారి వివిధ సామాజిక పద్ధతి పెన్షన్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా 7000 రూపాయలు అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, వికలాంగులు 6000 రూపాయలు, కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికి 10000 రూపాయలు చేయడం జరిగిందని, బాధ్యతగా పనిచేయగలిగిన ప్రభుత్వం మాదే అని తెలిపారు, ఒక సంవత్సరానికే ఇది సామాజిక భద్రత పెన్షన్లు, ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమం ద్వారా 33500 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని తెలిపారు, ఈ గ్రామంలో398 మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం 16 లక్షల 80 వేల రూపాయలు ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, అనంతపురం జిల్లాకు మరియు సత్యసాయి జిల్లాకు సాగునీరు అందజేస్తే ఇక్కడ రైతులు బంగారు పంటలు పండిస్తారు తెలిపారు, పకృతిని ఆరాధించాలి, నదులుకు హారతులు ఇవ్వాలి, ఇది సంస్కృతంలో ఒక భాగం అని పెద్దలు తెలిపారని తెలిపారు, జూలై నెలలో శ్రీశైలం డాం పూర్తయిందని ఈరోజు శ్రీశైలం నందు హారతి ఇచ్చి మల్లన్న దర్శించుకుని ఇప్పుడు ఈ ఈ ప్రజా వేదికలో పాల్గొంటున్నానని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షల, 74 వేల కోట్లు అప్పులు ఉన్నాయని. తెలిపారు. ఈ గ్రామంలో ఓబులమ్మకు పెన్షన్ లబ్ధిదారులకు నాణ్యమైన ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. యువత బెంగళూరుకు వలస




పోకుండా స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాళ్ళపల్లి, రత్నగిరి వద్ద రిజర్వాయర్ లు నిర్మించి సాగు, తాగునీరు అందిస్తామన్నారు. మడకశిర లో ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటు చేసి రాయలసీమను రతనాలసీమ సీమ చేసే బాధ్యతను తీసుకుంటామన్నారు.
అంతకుమునకు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నియోజకవర్గ సమస్యలనుముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎంపీ, పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పే స్వామి, ఎమ్మెల్యేలు, ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి, వెంకట ప్రసాద్, సునీతమ్మ, కాల్వ శ్రీనివాసులు, సీఈవో వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు...
# రేవంత్ రెడ్డికి ఉసురు తగులుతుంది

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్తన తాలిబ న్లను తలపించేలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మా జీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలతో సబితా ఇంద్రారెడ్డి కన్నీటిపర్యంతమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.
తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తమకు మాట్లాడేందుకు సభలో అవకాశం కూడా ఇవ్వలేదన్నారు. అవకాశం ఇవ్వాలని స్పీకర్ వద్ద నిరసన తెలిపామన్నారు. తాము నిరసన తెలిపితే కిరాతకంగా మార్షల్స్‌ను పెట్టి వ్యాన్‌లో ఎత్తిపడేశారని ఆరోపించారు. తమను నేరుగా బీఆర్ఎస్ భవన్‌కు తీసుకువచ్చినట్లు చెప్పారు. తమ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా, కోవా లక్ష్మిలు సభలోనే ఉండి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వమంటే ఇవ్వలేదని ఆరోపించారు. స్కిల్ డెవలప్‌మెంట్‌పై మాట్లాడేందుకు కూడా అవకాశమివ్వలేదన్నారు. మహిళలను కించపరచడం దారుణమన్నారు. వెల్‌లో తాము గంటన్నర, మహిళా శాసన సభ్యులు నాలుగున్నర గంటలు నిలబడినా తమకు అవకాశమివ్వలేదన్నారు. అసెంబ్లీ చరిత్రలో ఇలా ఎన్నడూ జరగలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 13 హామీలు నెరవేర్చలేక డ్రామాలకు తెరతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సభ్యుల పట్ల కిరాతకంగా, ఫ్యాక్షనిస్ట్‌లా, ఒక అపరిచితుడిలా, ఒక అహంకారిలా... అజ్ఞానంగా రేవంత్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మా మహిళా ఎమ్మెల్యేలచే కన్నీళ్లు పెట్టించినందుకు ముఖ్యమంత్రికి త్వరలో తగిన శాస్తి జరుగుతుంది అంటూ శాపనార్థాలు పెట్టారు. తమ మహిళా ఎమ్మెల్యేల ఉసురు ఆయనకు తగులుతుందన్నారు. కేసీఆర్ రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడే మొనగాడా... ఈ రేవంత్ రెడ్డి! అని ధ్వజమెత్తారు. రాజకీయాల్లో, పోరాటంలో కేసీఆర్ కాలిగోటికి కూడా సరిపోరన్నారు. కేసీఆర్ తెలంగాణ సాధించిన వ్యక్తి అన్నారు. 2009లో రేవంత్ రెడ్డి మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నందువల్లే గెలిచారన్నారు. ఉద్యమం సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా పారిపోయిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఆయన రోజుకో మాట మాట్లాడుతారన్నారు. ఓసారి సోనియా గాంధీని బలిదేవత అన్న ముఖ్యమంత్రి... ఇప్పుడు ఏమంటున్నారో చూడాలని అన్నారు. చిన్నవయస్సులో సీఎం అయ్యే అవకాశం వచ్చినందున, సద్వినియోగం చేసుకుని బాగా పాలన చేయాలని హితవు పలికారు.


## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల ఉపవర్గీకరణపై సుప్రీంకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించడం తెలిసిందే. దీనిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. శ్రీశైలం వద్ద సున్నిపెంటలో ఇవాళ సాగునీటి వినియోగదారులతో ముఖాముఖి సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణపై అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు హర్షణీయమని, దీన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. గతంలోనే వర్గీకరణ చేస్తూ ఏ, బీ, సీ, డీ కేటగిరీలు తీసుకువచ్చానని వెల్లడించారు. సామాజిక న్యాయం, జనాభా దామాషా ప్రకారం అందరికీ న్యాయం జరగాలని తాము మొదటి నుంచి చెబుతున్నామని, పార్టీ సిద్ధాంతం కూడా అదేనని చంద్రబాబు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణను తాను ఆనాడే ప్రతిపాదించానని వెల్లడించారు. అందుకే 1996-97లో రామచందరరావు కమిషన్ వేసి, ఆర్థిక పరిస్థితులన్నీ అధ్యయనం చేసిన తర్వాత... ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా తానే విభజించానని చంద్రబాబు వెల్లడించారు.
ఆ తర్వాత కాలంలో వర్గీకరణ అంశం అనేక కోర్టుల్లో విచారణకు వచ్చిందని, చివరికి సుప్రీంకోర్టులో నేడు ఏడుగురు జడ్జిల ధర్మాసనం వర్గీకరణ సబబేనని ధృవీకరించిందని చంద్రబాబు వివరించారు. ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులోనూ సామాజిక న్యాయం చేశామని చెప్పారు.

## ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకటరెడ్డిపై ఏసీబీ విచారణ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గనుల శాఖపై ప్రత్యేక దృష్టి సారించింది. గనుల శాఖ ఫైళ్లు బయటికి పోకుండా ఏపీఎండీసీ కార్యాలయాన్ని సీజ్ చేసింది. వైసీపీ హయాంలో ఏపీఎండీసీ ఎండీగా వ్యవహరించిన వెంకటరెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చర్యలకు ఉపక్రమించింది.
వెంకటరెడ్డిపై ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఇప్పటికే వెంకటరెడ్డిపై శాఖాపరమై న విచారణ పూర్తయినట్టు తెలుస్తోంది. ఆ నివేదికను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి అందించింది. కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంకటరెడ్డిపై బదిలీ వేటు వేయగా... ఆయన హైదరాబాద్ వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. 2021 నుంచి 2024 మధ్య గనుల శాఖలో జరిగిన పలు అక్రమాలకు వెంకటరెడ్డే బాధ్యుడని... గనులు, ఇసుక తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. మైనింగ్ విషయంలో ఎన్జీటీ, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కూడా తుంగలో తొక్కారన్న ఆరోపణలను వెంకటరెడ్డి ఎదుర్కొంటున్నారు.

# కుక్కల దాడిలో వృద్ధురాలు మృతి...



:రాజన్న సిరిసిల్ల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. జిల్లాలోని ముస్తాబాద్ మండలం సేవాళాల్ తండాలో పిట్ల రాజ్యలక్ష్మి (75) అనే వృద్ధురాలు పై కుక్కలు కిరాతకంగా దాడి చేశాయి. కుక్కలు రాజ్యలక్ష్మి తల, కడుపు భాగం పూర్తిగా తినేసాయి. కుక్కలు రాత్రి దాడి చేసి చంపగా... ఆమె కొడుకులు తెల్లవారి ఉదయం 9గంటలకు చూశారు. మృతురాలికి ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారని, వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉంటున్నట్లు సమాచారం. ఇంటికి తలుపులు లేకపోవడంతో దాడి చేసి ఉండవచ్చని గ్రామస్తులు అంటున్నారు. వృద్ధురాలిపై దాడి చేసిన కుక్కను గ్రామస్తులు చంపేశారు. గతంలో చిన్నపిల్లపై కూడా కుక్కలు దాడి చేశాయని, కుక్కలా బెడద నుండి రక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## నేడు అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం

- మొదటి పేజీ తరువాయి
కార్డుల జారీపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో సబ్ కమిటీ వేయనున్నట్లు చెప్పారు. రేషన్ కార్డుల జారీపై విధివిధానాలు సబ్ కమిటీ నిర్ణయిస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికీ తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ఇస్తామన్నారు. క్రీడాకారులు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం నామమాత్రంగానే ప్రోత్సహించిందన్నారు మంత్రి పొంగులేటి. బాక్సర్ నిఖత్ జరీన్, సిరాజ్ , ఈషాసింగ్ కు హైదరాబాద్ లో 600 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామన్నారు. నిఖత్ జరీన్, సిరాజ్ లకు గ్రూప్ 1 ఉద్యోగాలివ్వాలని కేబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలని కేబినెట్ లో నిర్ణయించామని మంత్రి పొంగులేటి అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 2లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. మరోసారి కోదండరామ్ , అమీర్ అలీఖాన్ పేర్లు ఎమ్మెల్సీ లుగా సిఫారసు చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి అన్నారు. దీంతో పాటు నిజాం షుగర్ ఫ్యాక్టరీని త్వరలో రీ ఓపెన్ చేస్తామని పొంగులేటి అన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని రీఓపెన్ కు కేబినెట్లో నిర్ణయించిందన్నారు. మూసీ ప్రక్షాళన చేయాలని ఇందుకోసం నిధులు కేటాయించిందన్నారు. హైదరాబాద్ నగరానికి మల్లన్న సాగర్ నీటిని తరిలించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుందన్నారు. మల్లన్న సాగర్ నుంచి హుస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లకు తరలించనున్నారు. 15 టీఎంసీల నీటిలో 5 టీఎంసీలు హైదరాబాద్ తాగునీరు, 10 టీఎంసీలు, మూసీ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చెరువులు నింపేందుకు కేబినెట్ నిర్ణయించిందన్నారు మంత్రి పొంగులేటి.

## ప్రకృతి విపత్తును రాజకీయం చేయొద్దు

వయనాడ్ దుర్ఘటనకు రాహుల్ గాంధీ కారణమ న్నట్టు బీజేపీ ఎంపీ తేజస్వీయాదవ్ మాట్లాడడం దారుణ మని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. ఢిల్లీలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తులను రాజకీయం చేయడం సరికాదని అన్నారు. గడిచిన 10 ఏళ్ల బీజేపీ హయాంలో ఎన్నో రైలు ప్రమాదాలు జరిగి వందల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఆ ప్రమాదాలకు బీజేపీ బాధ్యత వహిస్తుందా? అని ప్రశ్నించారు. బాధ్యత వహిస్తే ఎవరు రాజీనామా చేస్తారో బీజేపీ అధిష్టానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల భద్రత కోసం ఏటా రైల్వేశాఖ 20వేల కోట్లు ఖర్చు చేస్తుంది, ఆ 20 వేల కోట్లు ఎటుపోతున్నాయో సమాధానం చెప్పాలన్నారు. రైలు ప్రమాదాలకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ, అశ్విని వైష్ణవ్ లు రాజీనామా చెయ్యాలని వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు

- మొదటి పేజీ తరువాయి
కులాలు, షెడ్యూల్డ్ తరగతుల్లో ఉప వర్గీకరణ అనుమతించదగినదేనా? అనే అంశంపై సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం గురువారం తీర్పు చెప్పింది. మూడు రోజులపాటు వాదనలను విన్న తర్వాత తీర్పును నేడు వెలువరించింది. స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దవిందర్ సింగ్ కేసులో ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశాన్ని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి 2020లో నివేదించింది. వర్గీకరణ అనుమతించదగినది కాదని ఈవీ చిన్నయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో కోఆర్డినేట్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించవలసిన అవసరం ఉందని ఐదుగురు సభ్యుల ధర్మాసనం చెప్పింది.

## ఇలాంటి సమయంలో దేశమంతా వయనాడ్‌కు అండగా నిలబడాలి

- మొదటి పేజీ తరువాయి
కదిలిస్తోందన్నారు. ఇక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో పరిశీలించేందుకే తాను వచ్చానన్నారు. చాలామంది కుటుంబ సభ్యులను కోల్పోయారు... ఇళ్లనూ పోగొట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని చూస్తుంటే గుండె తరుక్కుపోతోందన్నారు. తమవంతు సాయం కచ్చితంగా చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సాయం చేస్తున్న డాక్టర్లు, నర్సులు, వాలంటీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడి పరిస్థితి చూస్తుంటే తనకు నోట మాట రావడం లేదని ప్రియాంకగాంధీ అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఇలాంటి విషాదమే చోటు చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. రాజకీయాలు మాట్లాడేందుకు ఇది సమయం కాదన్నారు.

## జులై జీఎస్టీ వసూళ్లు రూ.1.82 లక్షల కోట్లు

జులైలో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయి. ఆగస్ట్ 1న విడుదల చేసిన గణాంకాల ప్రకారం... గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 10.3 శాతం పెరిగి రూ. 1.82 లక్షల కోట్లకు చేరుకున్నాయి. జూన్ నెలలో మాత్రం వసూళ్లు (రూ. 1.74 లక్షల కోట్లు) తగ్గాయి. కరోనా తర్వాత మొదటిసారి వసూళ్లు 10 శాతం వరకు పడిపోయాయి. కానీ ఈ జులైలో రెండంకెల వృద్ధి సాధించింది. అయితే, ఈ ఏడాది ఏప్రిల్ నెల కంటే జీఎస్టీ వసూళ్లు తక్కువగా ఉన్నాయి. ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు 2.1 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జీఎస్టీ వసూళ్లు రూ. 6.56 లక్షల కోట్లుగా ఉన్నాయి.

## జగన్ ను కలిసిన వైసీపీ కార్పొరేటర్లు, నేతలు, కార్యకర్తలు...

- మొదటి పేజీ తరువాయి
కార్పొరేటర్లు, వైసీపీ నేతలు నేడు తాడేపల్లిలోని జగన్ నివాసానికి వచ్చారు. జగన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అధినేతకు శాలువాలు కప్పి సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందించారు. కొందరు మహిళా నేతలు ఆయనకు రాఖీలు కట్టి ఆశీస్సులు అందుకున్నారు. పలువురు జగన్ కు జ్ఞాపికలు బహూకరించారు. ఈ సందర్భంగా వారితో జగన్ ముచ్చటించారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం పార్టీ వైఖరిని వారికి వివరించారు. నిన్న సామాన్యులను కూడా తనను కలిసేందుకు అవకాశమిచ్చిన జగన్ ఇవాళ పార్టీ కార్యకర్తలను కూడా కలిశారు. వారితో సెల్ఫీలు దిగారు. వారితో మాట్లాడి ఉత్సాహం కలిగించారు.

## చెంది సురేష్ కుటుంబానికి సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ. యువ నాయకుడు. శ్రీకాంత్



**సీకే న్యూస్ చేగుంట ఆగష్టు 01 రిపోటర్ (కొండి శ్రీనివాస్ )**చేగుంట మండల్ రాంపూర్ గ్రామంలో ఇటీవల హఠాత్తుగ .చెంది సురేష్ మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ రాంపూర్ మాజీ సర్పంచ్ కశబోయిన భాస్కర్ జనరల్ సెక్రెటరీ మహేష్ దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయి కుమార్ గౌడ్ కన్యారం కౌంశెట్టి సతీష్ కుమార్ సోషల్ మీడియా మోహన్ నాయక్ యువజన అద్యక్షులు మద్దూరి రాజు గ్రామ అద్యక్షులు అశోక్ ఉపాధ్యక్షులు సిద్ది రాములు సీనియర్ నాయకులు శ్రీనివాస్ సోమ్లు తండ రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తక్షణమే మధ్యాహ్న భోజనం అమలు చేయాలి: ఎస్ఎఫ్ఐ నేత తరుణ్

- పెంట్లవెల్లి మండల కేంద్రంలో నేటికీ అమలు కానీ మధ్యాహ్న భోజనం
- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న అధికారులు
- తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలి
- టిఫిన్ బాక్స్ లతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
- భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్





**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండల పరిధిలోని ఉన్న అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సర్వే చేసి సందర్శించిన ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి తరుణ్ . అనంతరం ఆయన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, అలాగే హాస్టల్లో ఉన్న విద్యార్థులకు నేటికీ, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వంటి సమస్యలపై మండల ఎమ్మార్వో ప్రభాకర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఎస్ఎఫ్ఐ నేత తరుణ్ మాట్లాడుతూ మండల పరిధిలోని జటప్రోలు , మాధవస్వామి నగర్, యంగం పల్లి తండా, వంటి గ్రామాలలో, స్కూల్స్ ప్రారంభం అయినప్పటి నుంచి నేటికీ మధ్యాహ్న భోజన సమస్య ఉందని ఆయన తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్నం భోజనం లేక ఇంటికి వెళ్లి లేకుంటే టిఫిన్ బాక్సులు ఇంటి నుంచి తెచ్చుకుని తింటున్న పరిస్థితి కనిపిస్తుందని తెలిపారు ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవట్లేదనీ ఆయన అధికారులపై మండిపడుతూ ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమస్య లేకుండా చేయాలని ఆయన తెలిపారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం సమస్యలపై నోరు మెదపకుండా , విద్యాశాఖ పదవిని తనతోనే పెట్టుకోవడం చాలా దుర్మార్గమని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ విమర్శించారు తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఆయన కోరారు ప్రజా పాలన ,ప్రజల వద్దకే పాలన ,అధికారులే మీ వద్దకు ,అన్న నీతి మాటలు ఎక్కడికి పోయాయి అంటూ, ఆయన మండిపడ్డారు తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ,హాస్టల్స్ లలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు వంటి ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే వాటిని పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

## ఘోర రోడ్డు ప్రమాదం లో ముగ్గురు మృతి.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** మండలం గంగారం సమీపంలోని రామ గోవిందాపురం గ్రామం వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం లో ముగ్గురు మృతి చెందడం జరిగింది. ఈ ప్రమాదం రోడ్డుపై వెళ్తున్న లారీని వెనుక నుంచి అతివేగంతో బైక్ తో ఢీ కొట్టినరు ఈ క్రమంలో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందినారు. మృతుల వివరాలు రామ గోవిందాపురం గ్రామానికి చెందిన బేతి సురేష్ (25),ముత్తిన వేణు (18),కరీముల్లా (12) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినారు ఈ సంఘటనతో ఆ ప్రాంతం మొత్తం కూడా దుఃఖ సముద్రంలో నిండిపోయి ఉన్నది.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాల, ఆరు గారెంటీలను తక్షణమే అమలు చేయాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) కార్యదర్శి జాటోత్ కృష్ణ



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరామ్ నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాల అమలు చేయాలని కోరుతూ జూలూరుపాడు లో ప్రదర్శన,తహసిల్దారు ఆఫీసు ముందు ధర్నా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాలను, ఆరుగారంటీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్గారంటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జూలూరుపాడు లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ప్రదర్శన ,తహాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తహసిల్దార్ స్వాతి బిందు కుసమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. . అనంతరం కృష్ణ మాట్లాడుతూ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారని,

తాము వృద్దులవుతూ, తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయి, పెండ్లిలయ్యి వేరుపడి ఇరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటి కోసం అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ ఊరించి, ఉబ్బించిన డబుల్ బెడ్ రూమ్ ఇళు ్ళ ఎందుకూ పనికిరాకుండా పోయాయనీ,ఎవరో ఒకరిద్దరికే అవి లభించాయని, అలానే కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు లేక సంవత్సరాల కాలమైందని ఆయన అన్నారు.

కెసీఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చిందని,కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని,ఆరు గ్యారంటీలు, ఇంకా ఎన్నో హామీలు మానిఫెస్టోలో ప్రకటించారని,

,.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు పూర్తి కావస్తున్నదని,ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కనిపిస్తున్నదని ఆయన ఆరోపించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని,

ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్నీ, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలనూ ఇవ్వాలని,

అర్హులైన వారందరికీ ప్రభుత్వ వాగ్ధానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని,

జూలూరుపాడు మండలంలో మాన్యువల్ పహానీపై రుణాలు తీసుకున్న రైతుల రుణాలను రద్దు చేయాలని ఈ సందర్భంగా కృష్ణ డిమాండ్ చేశారు,కొత్త రుణాలు ఇవ్వాలని,పంటల భీమా పథకం జూలై, ఆగస్టు నెలల్లోనే అమలు చేయాలని,

వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందజేయాలని, 20 ఎకరాల లోపు వున్న వారిని ఎంపిక చేసి 10 ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని,

కౌలు రైతుల గుర్తింపునకు నిర్థిష్ట చర్యలు చేపట్టాలని,

వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12 వేల రూ?ల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని,జీవన వ్యయానికి అనుగుణంగా పెంచాలని,

భవన నిర్మాణ కార్మికులకూ, ఇతర అసంఘటిత, కాంట్రాక్టు కార్మికులకూ సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని,

స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని,

రైతుల, వ్యవసాయ కార్మికుల, విద్యార్థుల, యువజనుల, మహిళల తదితర అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని కృష్ణ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, మండల నాయకులు పారుపల్లి బాబురావు, కే పద్మ, తాటి నరసింహారావు, కంగాల వెంకటమ్మ , తాటి రోహిణి, కారం సరోజిని, భూక్య అరుణ ఎదులాపురం రాజమ్మ, వాంకుడోత్ సాలి, బానోత్ ధన్వంతరావు, వాంకుడోత్ లలిత, పారుపల్లి పద్మావతి, కంకటి లక్ష్మీనారాయణ, వర్ష సావిత్రి, బేబీ, సుజాత, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

- ఎమ్మార్పీఎస్. టీఎస్ జిల్లా నాయకులు. హరిప్రసాద్



**సి.కె న్యూస్ చేగుంట ఆగస్టు 01. రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**మెదక్ జిల్లా చేగుంట : ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా నాయకులు బాలసాయి హరిప్రసాద్ స్వాగతిస్తున్నామన్నారు.

సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ అంశంపై జరిగిన చర్చలో మాదిగలకు అనుకూలమైన తీర్పును ఇచ్చిన న్యాయమూర్తులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు,సుప్రీంకోర్టు వర్గీకరణ అంశంపై నియమించిన 7 జడ్జిలలో, 6 మంది జడ్జీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతిచ్చారు.ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, బిజెపి,కాంగ్రెస్, బిఆర్ఎస్,సీపీఎం,సిపిఐ ఇతర రాజకీయ పార్టీలకు నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.,ఆర్డినెన్స్ తెచ్చైనా ముందుగా తెలంగాణలోనే వర్గీకరణ అమలుచేస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషకరమన్నారు.మరియు విద్య,ఉద్యోగ, ఇతర రంగాల్లో మాదిగ,మాదిగ ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది.సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏ,బి,సి,డి వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం ఆశాభావం ఉన్నదన్నారు .ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో మాదిగ,మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేయాలనీ , అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై 2023 డిసెంబర్ 23న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ,అడ్వొకేట్ జనరల్ ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో కేసు విజయవంతం కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాము అని అన్నారు,. గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద,పార్లమెంట్ లో, సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ బిల్ ఆమోదం పొందాలని 3 సార్లు దీక్ష చేశారన్నారు.న్యూఢిల్లీలో పోలీసులు దీక్షలు భగ్నం చేసే ప్రయత్నాలు చేసినా,బెదరకుండా, భయపడకుండా జంతర్ మంతర్ లోనే దీక్షలు చేశామన్నారు.ఎమ్మార్పీఎస్ కార్యకర్తల కృషి ఫలితమే నేడు సుప్రీంకోర్టు తీర్పు అని,ఎస్సీ వర్గీకరణ వల్ల ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు,మాదిగ ఉప కులాలకు న్యాయం జరగబోతుందని అయన సంతోషం వ్యక్తం చేశారు.

## ఎస్సీ వర్గీకరణ విజయం అమరులకు అంకితం



**సీకే న్యూస్ ఆగస్టు 1 ధర్మసాగర్ మండలం అనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం సమీపంలో బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఎస్సీ ల ఏ బి సి డి వర్గీకరణ సాధించే పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు కన్నీటి నివాళులు అర్పించడం జరిగినది.అనంతరం టపాసులు పేల్చి వర్గీకరణ విజయోత్సవాలు జరుపుకోవడ మైనది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీకి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను,30 ఎల్లా ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎంతోమంది మాదిగ జాతి బిడ్డలు ప్రాణాలు కోల్పోవడం జరిగినది.అక్రమ కేసులు పోలీసు నిర్బంధాలు, కుటుంబాలను వదిలి దూరంగా బ్రతికిన ఎన్నో రోజులు ఆకలితో కడుపు మాడిన రోజులు గడిపాము,నేడు సాధించిన వర్గీకరణ విజయాన్ని అమరులకు, కష్టపడిన ప్రతి ఒక్క ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు, ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి వివిధ రూపాలలో వివిధ సందర్భాలలో వివిధ సమయాల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల బాబు కొట్టే శివ , పుట్ట దేవరాజు, పుట్ట ప్రణయ భాస్కర్ ,చిలుక రాజు, గంగారపు మధు, గంగారపు రాజు ,గంగారపు వినయ్, నక్క ప్రశాంత్ ,గంగారపు ప్రశాంత్, ఏనుట్ల అనిల్ ,ఇటుకల రాజేందర్, నక్క పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీల వెంటనే అమలు చేయాలి.

- మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన తహశీల్దారి కార్యాలయం ముట్టడి .
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి, మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వము రేషన్ కార్డుల, కొత్త పెన్షన్లు, ఇల్లు,ఇళ్ల స్థలాలు తదితరు అనేక సమస్యలు పరిష్కారం కోసం పేద ప్రజల సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని తమ వృద్ధులవుతూ తమ పిల్లలకు పెరిగి పెద్దవాళ్ళు వేరుపడి ఇరుకుగా బతుకుతున్న పేదజీవుల వీటి కోసం అలమటిస్తున్నారని కెసిఆర్ నిరంకుశ పాలనపై కాంగ్రెస్ పాలన వచ్చిందని కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని ఆర్ గ్యారంటీలు ఇంకా ఎన్నో హామీలు మానిపెస్టోల్ ఇచ్చింనా రేవంత్ ప్రభుత్వం వచ్చి 7 నెలల పూర్తికావస్తున్న ఇచ్చిన వాగ్దానాలు అమల్లో తాత్సరం కనిపిస్తున్నదని, రైతుల వ్యవసాయ కార్మికుల విద్యార్థుల ఇవ్వుకుల మహిళల తదితర అన్ని వర్గాల ప్రజల సమస్యలు అనేకం ఉన్నాయని వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి రక్షించడానికి ఎమ్మెస్పీ కోసం కేంద్రంతో కొట్లాటడంతో పాటు అన్ని రకాల పంటలకు భువన ఇవ్వాల్సి ఉన్నదని,అలానే పాత రుణాలు మాఫీ చేయడంతో పాటు కొత్త రుణాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక కనీస వేతన చట్టం అమలు చేయాలని వారికి ఇస్తానన్న ఏడాదికి 12 వేల రూపాయల పెన్షన్ కూడా అమలు చేయలేదని, నిరుద్యోగ ఖాళీలన్నీటిపై శ్వేత పత్రం ప్రకటించి వాటికి జాబ్ క్యాలెండర్ ప్రకటించి భర్తీ చేయాలని విద్యార్థుల స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ బకాయిల సంవత్సరాల తర్వాత పెండింగ్లో ఉన్నాయని వీటిని విడుదల చేయటమే జరుగుతున్నదని గ్రామపంచాయతీ పనులకు బిల్లులు విడుదల చేయక అవి ఆరోగ్యస్తు ఉన్నాయని ఆరోగ్యశ్రీ బిల్లులు రోగులను ఇబ్బందికి గురి చేస్తున్నారని పోడు భూముల సమస్యలు పూర్తిగా పరిష్కారం కాలేదని ధరణి సమస్యతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అంటారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రెస్ట్ కార్డులు ఇవ్వాలని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలని రహితంగా రుణాలు రద్దు చేయాలని, ధరణి సమస్యను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మికులకు 12,000 జీవనభృతిని వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్,ఒగ్గు నాగిరెడ్డి, కొరసా వెంకటేష్, పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు, దుంప రాఘవులు, రెడ్ వెంకటేష్, కందిమళ్ళ ప్రసాద్, ఆదాం, కృష్ణ,దేవి, చిన్న భద్రం, సురేష్ అలివేలు, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.ఖ

# విద్యార్థి అడుగు లక్ష్యం వైపు సాగాలి

● డి.ఎస్.పి విష్ణు రఘువీర్



**పలమనేరు, ఆగస్టు 1, సి కె న్యూస్.** పలమనేరు పట్టణంలోని, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు, పలమనేర్ డి.ఎస్.పి విష్ణు రఘువీర్ మరియు పలమనేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ విష్ణు రఘువీర్ మాట్లాడుతూ....

ప్రతి విద్యార్థి లక్ష్యం దిశగా అడుగు వేయాలని, అందుకు కావలసిన ప్రణాళికను ఇప్పుడే సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు.

డిఎస్పి మాట్లాడుతూ... విద్యార్థులు టీచర్లను ప్రశ్నలు అడిగినప్పుడు మాత్రమే, సందేహనివృత్తి ఉంటుందని, అలా కాకుండా, డౌట్ అడిగినప్పుడు ఏమనుకుంటారో ఏమో అని సైలెంట్ గా ఉండకూడదని, మరియు మన జీవిత లక్ష్యం డాక్టరు,టీచరు కావాలని ఉంటుందని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని, విద్యార్థి చదువుకునే రూమ్ లో గోడ పైన రాసి పెట్టుకోవాలని, ప్రతిరోజు, మనం మన లక్ష్యాన్ని చూసినప్పుడు, కచ్చితంగా ఆ లక్ష్యం వైపు అడుగులు వేయడానికి అవకాశం ఉంటుందని, ఉండాలని, పట్టుదలతో చదవాలని, ఈ సందర్భంగా డిఎస్పి తెలియజేశారు.

వీలైనంతవరకు సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, సెల్ఫోన్ వల్ల విద్యార్థులు ఏకాగ్రత శక్తి తగ్గిపోతుంది అని, సెల్ ఫోన్లు మనకు అవసరమైన దాంతోపాటు, అనవసరమైనవి ఎక్కువ వస్తుంటాయని, దానివల్ల మన ఏకాగ్రత దెబ్బతింటుందని ఆయన తెలియజేశారు.

ఏకాగ్రత పెరగడానికి ధ్యానం ఒకటే మార్గమని, ధ్యానం ద్వారా ఏకాగ్రత సాధ్యమవుతుందని ఈ సందర్భంగా పిల్లలను మోటివేట్ చేశారు.

పలమనేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... పిల్లలంతా శ్రద్ధగా చదువుకోవాలని, బాగా చదివితే, మంచి భవిష్యత్తు ఉంటుందని, క్రమశిక్షణతోనే చదువు సాధ్యమవుతుందని, ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో పలమనేరు డిఎస్పీ విష్ణు రఘువీర్, సిఐ చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుతో ఎం ఆర్ పి ఎస్ సంబరాలు



**సి కె న్యూస్ ఆగస్టు ఫస్ట్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్:**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని నారాయణ గిరి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వక్కల ప్రభాకర్ ఆధ్వర్యంలో డప్పు సప్పులతో టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఉద్యమాల ఫలితంగా అమరుల సాక్షిగా ఈనాడు సుప్రీంకోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం చాలా సంతోషకరమని అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక నాయకులు మందకృష్ణ మాదిగ అనేక కష్ట నష్టాలకు ఓర్చుకొని ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయి నేడు వర్గీకరణ సాధించడం జరిగిందని అన్నారు వెంటనే ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు వర్గీకరణ అమలు చేయాలని కోరారు. ఈ తీర్పు ఎమ్మార్పీఎస్ అమరవీరులకు అంకితం అని అన్నారు .ఈ కార్యక్రమంలో సదానందం భాస్కర్, రమేష్, కుమారస్వామి,వెంకట స్వామి కృపానంద్ ,నరేష్, సంజీవ, పరశరాములు తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే తుమ్మల నర్సయ్య గారి ప్రథమ వర్ధంతి.

- ఘనంగా నివాళులర్పించిన.తుమ్మల నరసయ్య కుటుంబ సభ్యులు. కొడుకులు తుమ్మల శ్రీనివాస్ లక్ష్మి.
- తుమ్మల శ్రీధర్ అపర్ణ.
- కూతుర్లు అల్లుళ్ళు మనవాళ్లు మనవరాలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు ఒకటి.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నరసయ్య గూడెం కీర్తిశేషులు తుమ్మల నరసయ్యగారి ప్రథమ వర్ధంతి సందర్భంగా తుమ్మల నరసయ్య సేవా సమితి అరూర్ సభ్యులు వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన యొక్క ఆత్మ శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటూ తుమ్మల నరసయ్య సేవాసమితి అరుర్ సభ్యులు కోరుకున్నారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు ప్రతి ఒక్క గ్రామం నుంచి వచ్చిన ప్రజలు కార్యకర్తలు మరియు వివిధ మండల పార్టీ నాయకులు జిల్లా పార్టీ నాయకులు రాష్ట్ర పార్టీ నాయకులు అఖిలపక్ష నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ పెద్దలు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ తండ్రి మేకల ఐలయ్య తుది శ్వాస విడిచారు.

**సీకే న్యూస్ ఆగస్టు1 ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్:**ధర్మసాగర్ మండల్ సాయి పేట గ్రామం కి వెళ్లి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించి వారి కుమారులు మేకల రమేష్, సురేష్,మేకల ప్రవీణ్ మేకల నగేష్ కుటుంబ సభ్యులను ఓదార్చిన తెలుగు దేశం పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి లిపుట్ట రజనీకాంత్.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టి ఎన్ యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం . మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టే దామోదర్ , సాయి పేట గ్రామ అధ్యక్షులు



రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి దంపతులకు నివాళులర్పించిన సాధు రమేష్ రెడ్డి..



**తల్లాడ ఆగస్టు 1సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ప్రేమలత భార్యాభర్తలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి గురువారం ఆయన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కిషోర్ ను పరామర్శించారు. ఇరువురు భార్య భర్తలు మృతి చెందటం బాధాకరమన్నారు. నివాళు లర్పించిన వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు తాతా రఘురాం, సింగు రాజయ్య, మాదాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వరద బాధితుల సేవలో ఇంద్ర క్రాంతి పదం.

పునరావాస కేంద్రాలలో వరద బాధితులకు ఆహారాన్ని అందిస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 01,**ఇటీవల గోదారి వరదలతో ముంపు గురైన భద్రాచలం పట్టణంలోని కొత్త కాలనీ ఏఎంసీ కాలనీ వరద బాధితులకు ఇందిరా క్రాంతి పదం మండలం మహిళా సమైక్య సభ్యులు బాసటగా నిలుస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వరద బాధితులు కేంద్రాలకి తరలించగా రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ భద్రాచలం పట్టణంలోని రిక్షా కాలనీ మండలం మహిళా సమైక్య సభ్యులు వరద బాధితులకు గత నెల 27 నుండి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం తో పాటు సాయంత్రం భోజన సదుపాయాన్ని కూడా పునరావాస కేంద్ర ఆవరణలోనే నాణ్యమైన భోజనాలను తయారుచేసి వరద బాధితులకు అందిస్తున్నారు. వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రెవిన్యూ పంచాయితీ అధికారులతో పాటు సేఫ్ ఉద్యోగులు అంగనవాడి టీచర్లు



సమన్వయం తో ప్రతిరోజు పురావస కేంద్రాలను సందర్శించి వరద బాధితులకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పిస్తున్నారు. వరద బాధితులకు ఆహారాన్ని అందించే బాధ్యతను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డి ఆర్ డి ఓ అధికారులు మండల మహిళా సమైక్యకు అప్పజప్పటం పట్ల ఇటు వరద బాధితులతో పాటు మండల మహిళ సమైక్య సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## రంగారెడ్డి జిల్లా ఫోటో గ్రాఫర్ల ఆత్మీయ సభ పోస్టర్ ఆవిష్కరణ



**సీ కే న్యూస్:**స్థానిక ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్, బీజేపీ లీడర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి
శంషాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ సుష్మా వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,పిఎసిస్ చైర్మన్ దవనాకర్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ లీడర్ మంచర్ల శ్రీనివాస్ రాల్లగూడ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్ చేతుల మీదగా

రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల ఆగస్టు 6వ తేది శంషాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా ఆత్మీయ సభ పోస్టర్ నీ స్థానిక ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ మరియు శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి శంషాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ సుష్మా ,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,పిఎసిస్ చైర్మన్ దవనాకర్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ లీడర్ మంచర్ల శ్రీనివాస్ రాల్లగూడ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్ గార్లు చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమాన్ని గతంలో మాదిరిగానే ఫోటోగ్రాఫర్లు అందరూ కలిసికట్టుగా సమిష్టిగా ఉండి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు,అదేవిధంగా జిల్లా అసోసియేషన్ కి అన్ని రకాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు శివలింగం గౌడ్,ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్ , కోశాధికారి ఏర్పుల మల్లేష్, శంషాబాద్ మండల అధ్యక్షులు సుమన్ ,మహేశ్వరం అధ్యక్షులు విజయ్, మంచాల అధ్యక్షులు పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ గౌడ్ , మహేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ ఉపవర్గీకరణ సుప్రీంకోర్టు చరిత్రాత్మక నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన సండ్ర వెంకట వీరయ్య .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ చరిత్రత్మక సుప్రీంకోర్టు తీర్పుపై సండ్ర వెంకట వీరయ్య హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ చేసిన 30 ఏళ్ల పోరాటానికి న్యాయం దక్కిందని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు తోడుగా మద్దతు పలికిన ప్రతి ఒక్కరి కల నెరవేరింది అన్నారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తించి న్యాయం చేకూర్చిందన్నారు. వర్గీకరణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారి చేసి సహకరించిన ప్రధాని మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, వర్గీకరణ అవసరమని సమర్ధనీయమని తెలుపుతూ తీర్పురావడం ప్రతి ఒక్కరి విజయం అన్నారు.

## నేనే రాజు నేనే మంత్రి లా వ్యవహరిస్తున్న సరూర్నగర్ ఎమ్మార్వో




**సికే న్యూస్ ప్రతినిధి: రాజ్ కుమార్ ఆగస్టు, 01:**అక్రమ బోర్వెల్స్ లకు పూర్తిగా సహకరిస్తున్న సరూర్నగర్ ఎంఆర్ఓ క్రిష్ణ అలుకాపూరి చౌరస్తాలో భారీ ఎత్తున అక్రమ బోర్ నడుపుతున్న సాయి శ్రీనివాస బోర్వెల్స్ పై చర్యలకు వెనకాడుతున్న ఎమ్మార్వో ఇట్టి విషయంపై స్థానిక విలేకరులు ఎమ్మార్వో ని వివరణ కోరగా తాను ఎక్కడో బయట ఉన్నానంటూ సిబ్బందిని కూడా పంపలేనంటూ బోర్వెల్స్ యాజమాన్యంతో కుమ్మక్కై మీరేం చేసుకుంటారో చేసుకోండి నేనే రాజు నేనే మంత్రి అనే తరహాలో ప్రస్తుతం ఎమ్మార్వో వ్యవహరిస్తున్నారు ఇలాంటి అధికారులు సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతారో ప్రభుత్వం ఆలోచన చేయాలి ఇట్టి అధికారిపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకొని సస్పెన్షన్ చేయాల్సిందిగా కోరుతున్నాము అలాగే విలేకరిపై దూషణ పర్వానికి దిగడం అధికారి యొక్క దిగజారుడుతనానికి నిదర్శనం ఇట్టి అధికారులు సమాజానికి మేలు చేయకపోగా సహృద్భవ వాతావరణానికి కీడు చేస్తున్నారు బోర్లా యజమాన్యానికి కొమ్ముకాస్తూ లంచాల రూపంలో తమ జేబులు నింపుకుంటున్నారు. ప్రశ్నించిన పాత్రికేయులపై విపరీతమైన దూషణకు దిగుతూ తాము నియంతలం అనే భావనలో ఉన్నారు ఈ అధికారి పై చర్యలు తీసుకోవాల్సిందిగా పాత్రికేయులు రేపు కలెక్టరేట్లో ఫిర్యాదు చేయనున్నారు.

## విద్యార్థులకు ఎన్నికల ప్లాట్ల ఎంతో అవగాహన వస్తుంది.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు ఒకటి.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి స్కూల్లో ఈరోజు..మాకు అసెంబ్లీ ఎన్నికలు... యాదాద్రి జిల్లా వలిగొండ పట్టణ గాయత్రి స్కూల్లో

ఈరోజు నమూనా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనురాధ గారు మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు. ఈ హక్కుని ప్రతి పౌరుడు వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. దీని ద్వారా విద్యార్థులకు ఎన్నికల పట్ల ఎంతో అవగాహన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ పడమటి మురళీధర్ రెడ్డి, కొంతము బిక్షపతి, పాలకూర్ల వెంకటేశం, బిమిడి కవిత,గుండ్ల రమ పోలీస్ భరత్, లివ్విందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో గాడి విజయ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 01,భద్రాచలం యూత్ కాంగ్రెస్ ఎన్నికల బరిలో భద్రాచలం పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు గాడి విజయ్ బరిలో నిలిచి పోటీ చేస్తున్నారు. ఈనెల 5 నుండి సెప్టెంబర్ 5 వరకు ఆన్లైన్ పద్ధతిలో జరగనున్న ఎన్నికల ప్రక్రియలు భద్రాచలం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాడి విజయ్ పోటీ చేస్తుండతో పాటు మండల అధ్యక్షులుగా ఆకుల వెంకట్ కార్యదర్శిగా మాచినేని భాను పోటీలో నిలుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రాధాన్యత గల యువజన కాంగ్రెస్ విభాగం నుండి గాడి విజయ్ ఆకుల వెంకట్ మాచినేని భాను పోటీ చేస్తుండడంతో యువజన కాంగ్రెస్ కార్యకర్తలలో నూతన ఉత్సాహం రెట్టింపు అవుతుంది. సుదీర్ఘకాలంగా యువజన సమస్యలపై అనేక రకాల పోరాటాలు నిర్వహించిన విజయ్ మారిన రాజకీయ సమీకరణలు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ యువజన విభాగంలో అనేక రకాల బహుముఖ కార్యక్రమాలు నిర్వహించుట తో పాటు స్వచ్ఛంద సేవ కార్యక్రమాల నిర్వహిస్తూ యువకుల లో పట్టు సాధించారు. ఈ సందర్భంగా గాడి విజయ్ పత్రిక ముఖంగా మాట్లాడుతూ యువతీ యువకుల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ అనేక రకాల స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను నిర్వహించిన తనని యువజన కాంగ్రెస్ భద్రాచలం నియోజవర్గ అధ్యక్షులుగా గెలిపించాలని కోరారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఆశీస్సులతో కచ్చితంగా గెలుపొందుతానని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 5 వరకు ఆన్లైన్ పద్ధతిలో జరిగే ఓటింగ్ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ యువజన సభ్యులందరూ తప్పకుండా పాల్గొనాలని కోరారు. 20 29 లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయటమే లక్ష్యంగా యువత రాజకీయాల్లో కొచ్చి కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయాలని గాడి విజయ్ ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం యువతకి పిలుపునిచ్చారు

# మందకృష్ణ మాదిగ , నరేంద్ర మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం

● ఎమ్మార్పీఎస్ , భాజపా శ్రేణులు ఆధ్వర్యంలో.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.మాదిగ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కావాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమానికి గురువారం భారత సుప్రీం ధర్మాసనం ఏబిసిడి వర్గీకరనను అమలు చేయాలని తీర్పు ఇచ్చినందుకు అభినందనలు తెలియజేస్తూ 30 సంవత్సరాలుగా పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ విజయం సాధించిన సందర్భంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భాజపా నాయకులు కలసి సత్తుపల్లి అంబేత్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ , నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ భాజపా నాయకులు జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సత్తుపల్లి నియోజకవర్గం కన్వీనర్ భాస్కర్ ని వీరంరాజు మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ కు పూర్తిగా మద్దతు పలికి రిజర్వేషన్ అమలు కావటానికి సహ సహకరించిన భారతీయ జనతా పార్టీ పెద్దలకు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి 30 సంవత్సరాలపాటు రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ కి ఈ 30 సంవత్సరాల పాటు వారి అడుగుజాడల్లో నడిచి పోరాటం చేసినటువంటి ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి ఈ ఉద్యమానికి సహకరించినటువంటి అన్ని వర్గాల ప్రజలకు నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ రిజర్వేషన్ల అమలు జరగడం కోసం ప్రత్యేకంగా కృషిచేసి శ్రద్ధ వహించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ఉద్యమ యోధులు మందకృష్ణ కి పాలాభిషేకం చేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,గోళ్ళమూడి శ్రీనివాసరావు,ముత్తారావు, లక్ష్మణ్, సాదు జానకిరామ్, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు తో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు పాలకొల్లు శ్రీనివాస్,బానోత్ విజయ్,శివ యాదవ్,కార్తీక్ యాదవ్, మేరుగు శేషగిరి రావు,పర్శ రాంబాబు,అశోక్,నాగేంద్ర,నిమ్మగడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు కొంకల చెన్నయ్య



సి కే న్యూస్ : ఆగస్టు 1:శ్రీనగర్ కాలనీ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు కొంకల చెన్నయ్య మరియు శ్రీనగర్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు,జమాల్పూర్ చందలాల్, అడ్వకేట్ శ్యాంసుందర్,చౌలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ,భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,

రాములు,మరియు కాలనీవాసులు అంగన్వాడి కేంద్రం శిథిలావస్థలో ఉంది రూము కురుస్తున్నందున నూతన భవనం నిర్మించవలసిందిగా బాలామృతం గుడ్లు రిజిస్టర్స్ బుక్స్ పాడవుతున్నాయి.కావున నూతన భవనం నిర్మించవలసిందిగా టీచర్ వై శ్రీదేవి కోరారు.స్పందించిన పట్టణ అధ్యక్షులు చెన్నయ్య వెంబడే మున్సిపల్ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో మాట్లాడి. మున్సిపల్ అధికారులకు తెలియజేసి త్వరగా నూతన బిల్డింగ్ ఏర్పాటు పై మాట్లాడుతామని తెలియజేశారు

# తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి.

● జిల్లా కలెక్టర్ జితిష్ .వి పాటిల్..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 01,స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ను జిల్లా కలెక్టర్ జితిష్ వి.పాటిల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత వివరించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ఆరోగ్య శాఖ సమన్వయంతో తల్లిపాల సంస్కృతి వలన తల్లులకు మరియు పిల్లలకు కలిగే ప్రయోజనాల పై అవగాహన కలిగించాలని, బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం, మొదటి ఆరు నెలలు వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల మీదట అనుబంధ కుటుంబ ఆహారం అదనంగా ప్రారంభించడం, తల్లిపాలు రెండు సంవత్సరాల వయసు వరకు లేదా వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం మరియు సరైన పోషణ విధానం పై వారికి వివరించాలని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను క్షేత్ర స్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త పొనుగోటి సంపత్, జిల్లా ప్రాజెక్ట్ అసోసియేట్ బి.రాము, ప్రాజెక్ట్ స్థాయి కోఆర్డినేటర్లు రామకృష్ణ, శ్రీకాంత్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది మృతికి సంతాపం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 01,సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్ బాబు (84) మృతికి సంతాపంగా గురువారం ఫుల్ కోర్టు రెఫరెన్స్ ఏర్పాటు చేశారు. బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అభ్యర్ధన మేరకు జిల్లా కోర్టులో గురువారం ఫుల్ కోర్టు రిఫరెన్స్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ, వట్టి కొండ సురేష్ బాబు న్యాయ వ్యవస్థకు అనేక సేవలందించారని అటువంటి గొప్ప న్యాయవాదిని కోల్పోవడం చాలా బాధాకరమని న్యాయ మూర్తులు అందరి తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కి నేని సత్యనారాయణ మాట్లాడుతూ వట్టికొండ సురేష్ బాబు 61 సంవత్సరంల నుండి న్యాయవాద వృత్తిలో విశిష్ట సేవలను అందించారని ఉమ్మడి ఖమ్మం జిల్లా మధిర మండలం, అల్లినగరం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు వట్టికొండ నాగేశ్వరరావు, వెంకట నరసమ్మ దంపతులకు 1940 లో జన్మించారని, ఉస్మానియా యూనివర్సిటీ నుండి న్యాయ శాస్త్ర పట్టా తీసుకొని బార్ కౌన్సిల్ లో న్యాయవాదిగా నమోదు అయ్యారని అనంతరం 1963 లో బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా నమోదు చేసుకొని అనేక సివిల్ క్రిమినల్ కేసులతో పాటు ప్రభుత్వ న్యాయవాదిగా పలుమార్లు భార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సేవలందించారని అనేక సంస్థలకు స్టాండింగ్ కౌన్సిల్ గా ఉన్నారని అనేకమందిని తన శిష్యులుగా బార్ అసోసియేషన్కు పరిచయం చేశారని వారి మరణం బార్ అసోసియేషన్ కు తీరని లోటు అని వారికి కన్నీటి వీడ్కోలు తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి, రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ , మూడవదనపు జడ్షల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబురావు, పబ్లిక్ ప్రాసెక్యూటర్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పోసాని రాధాకృష్ణమూర్తి, వెలగల నాగిరెడ్డి, రావి విజయకుమార్, మీర్జా ఫిరదౌషి, లావణ్య,విశ్వశాంతి, నాగలక్ష్మి, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం నుండి వి.పురుషోత్తమరావు పి నిరంజన్ రావు, నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ,, రమేష్ కుమార్ మగ్గం పలివెల సాంబశివరావు పలివెల గణేష్ బాబు కే పుల్లయ్య ఈ పురుషోత్తమ రావు కే నాగేశ్వరరావు పురుషోత్తం మారపాక రమేష్, విట్టల్ పాతూరి,కాంతయ్య, వి. వేణుమాధవ రావు , గాజుల రామమూర్తి, విజయ భాస్కర్ రెడ్డి జనపరెడ్డి గోపికృష్ణ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కృష్ణయ్యకు నివాళులర్పించిన మోదుగు ఆశీర్వాదం....

కార్యక్రమంకు పలువురు నాయకులు హాజరు...



తల్లాడ ఆగస్టు 01, (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ .... తల్లాడ మండలం పినపాక గ్రామంలో ఎక్కిరాల కృష్ణయ్య (65) గత కొంతకాలంగా హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించారు..

సోమవారం ఆయన దశదిన కార్యక్రమం వారి స్వగృహం పినపాకలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ తల్లాడ మండల అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం హాజరై కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు అధైర్య పడవద్దని అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు తేళ్లపుట్ట వెంకటేశ్వర్లు,ఆ పార్టీ మహిళా విభాగం నాయకురాలు ఎక్కిరాల అనుసూర్య,ఎక్కిరాల కృష్ణ కుమార్తెలు కర్లకంటి మరియమ్మ,వేల్పుల స్వప్న, మావిశెట్టి శ్రీలత,స్థానికులు కారుమంచి వెంకటి,నానయ్య నరసింహారావు తదితరులు కృష్ణయ్యకు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు...

# ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు, ఎమ్మార్పీఎస్ ఉద్యమ అమరవీరులకు అంకితం




● తల్లాడలో సంబరాలు జరుపుకున్న బిజెపి ఎమ్మార్పీఎస్ నాయకులు

ఖమ్మం / తల్లాడ ఆగష్టు 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :గురువారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కావాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమానికి గురువారం భారత సుప్రీం ధర్మాసనం ఏబిసిడి వర్గీకరనను అమలు చేయాలని తీర్పు వెలువడింది

ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తూ 30 సంవత్సరాలుగా పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ విజయం సాధించిన సందర్భంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భాజపా నాయకులు కలసి తల్లాడ పురవీధులలో ఊరేగింపు చేస్తూ సంబరాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ భాజపా నాయకులు మాట్లాడుతూ ఈ రిజర్వేషన్ కు పూర్తిగా మద్దతు పలికి రిజర్వేషన్ అమలు కావటానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ పెద్దలకు భారత ప్రధాని నరేంద్ర



మోడీ కి 30 సంవత్సరాలపాటు రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కృష్ణ కి ఈ 30 సంవత్సరాల పాటు వారి అడుగుజాడల్లో నడిచి పోరాటం చేసినటువంటి ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరికి ఈ ఉద్యమానికి సహకరించినటువంటి అన్ని వర్గాల ప్రజలకు నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ రిజర్వేషన్ల అమలు జరగడం కోసం ప్రత్యేకంగా కృషిచేసి శ్రద్ధ వహించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ఉద్యమ యోధులు మందకృష్ణ కి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు ఆపతి వెంకట రామారావు చల్లా నాగులు తేజావత్ బాలాజీ నాయక్ గాద కృష్ణారావు వాడవల్లి నాగేశ్వరరావు రాయల రమేష్ గొల్లమందల నరేష్ చల్లా కృష్ణ చల్ల నరేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరివెంకటేశ్వరరావు ఇసనపల్లి అశోక్ డి వెంకటేశ్వర్లు ఆశీర్వాదం గొడ్ల వెంకటరత్నం గాడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నరు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు



సికె న్యూస్ వేములపల్లి ఆగస్టు01: సుప్రీంకోర్టులో జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆయా రాష్ట్రాలలో ప్రవేశపెట్టొచ్చని తీర్పు వెలువరించడంతో వేములపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగ అన్న నిర్వహిస్తున్న రిజర్వేషన్ పోరాట ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టులో తీర్పుకు నిదర్శనమని అన్నారు రాబోయే రోజులలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ప్రాతిపదికన జాబులు చేసుకోవచ్చని ఇది ప్రతి ఒక్కరు స్వాగతించాల్సిన విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యూత్ కమిటీ సభ్యులు కాలనీవాసులు భారీ ఎత్తున పాల్గొని సంబరాలు చేసుకున్నారు

# సీనియర్ న్యాయవాది సురేష్ బాబు మృతి బాధాకరం

● సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

సీ కే న్యూస్ : సీనియర్ న్యాయవాది వట్టికొండ సురేష్ బాబు (84) మరణం బాధాకరమని, కమ్యూనిస్టు ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచి తనవంతు సహకారాన్ని అందించిన సురేష్ బాబు లేనిలోటు తీర్చలేనిదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సురేష్ బాబు మృతదేహాన్ని గురువారం సాబీర్ పాషా సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వట్టి కొండ సురేష్ బాబు న్యాయ వ్యవస్థకు అనేక సేవలందించారని, నేటితరం న్యాయవాదులను సురేష్ బాబు ఆదర్శమని అన్నారు. సురేష్ బాబు మృతిపట్ల అసెంబ్లీ సమావేశాల్లో వున్న కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారని



సాబీర్ తెలిపారు.

# సుప్రీంకోర్టు తీర్పు కు సంబరాలు చేసుకున్న మాదిగలు

**ఎమ్మార్పీఎస్ ప్రధాన నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ మాదిగ, యాదగిరి మాదిగ ,మంద నరసింహ**





**సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు పట్టణ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ సులిగిరి శ్రీనివాసులు, యాదగిరి, మంద నరసింహ ఆధ్వర్యంలో గురువారం భారీ స్థాయిలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మాన్యశ్రీ మందకృష్ణ నాయకత్వం వర్ధిల్లాలంటూ ప్రదర్శన ను నిర్వహించడం జరిగినది అనంతరం వారు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో సుప్రీంకోర్టు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విషాధికరించి వర్గీకరణ పోరాటం న్యాయమైనదని సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు నివ్వడంతో రాష్ట్రంలో మాదిగలు మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుర్తించి, గౌరవించి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితాన్ని అందించిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మనసారా కృతజ్ఞతలు ధన్యవాదాలు, తెలిపారు అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా గ్రామ గ్రామాన మాదిగ ఉప కులాల ప్రజలను ఏకం చేసి,ఢిల్లీ నడిబొడ్డున దండోరా మోగించి, అలుపెరుగని పోరాటం చేసి,సుప్రీంకోర్టు ద్వారా న్యాయ ఫలితాన్ని అందించిన మందకృష్ణ మాదిగ కి పాదాభివందనాలు తెలిపారు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా వీరమరణం పొందిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ,ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గౌరవించి,ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా ప్రతి రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ సంఘం, వివిధ ప్రజా సంఘాల నాయకులకు మద్దతుగా పాల్గొని అండగా నిలిచిన రాజకీయ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంట్లో ఒక్కోసారి తినడానికి తిండి లేకున్నా, భార్య పిల్లలను విడిచిపెట్టి మందకృష్ణ మాదిగ ఎప్పుడు పిలుపునిచ్చిన అందుకొని ప్రభుత్వాలకు వణుకు పుట్టించిన,ఎమ్మార్పీఎస్ నాయకులకు,కార్యకర్తలకు మనసారా సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు టౌన్ నాయకులు ఎం ఎస్ పి పార్టీ నాయకులు మహిళా నాయకులు మాదిగ లాయర్ లు తదితరులు పాల్గొన్నారు

సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి: స్థానిక మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో అంబేద్కర్ కూడలి దగ్గర బాణాసంచా పేలుస్తూ పెద్ద ఎత్తున మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున సంతోషం వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ 30 ఏళ్ల అలుపెరుగని పోరాటానికి ప్రతిఫలం లభించిందని ఈ పోరాటంలో అమరులైన మాదిగలకు నివాళు లర్పిస్తున్నామంటూ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామ ప్రజలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ తీర్పు పట్ల నారాయణపురంలో సంబరాలు..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 1 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )**ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా భారత అత్యున్నత న్యాయస్థానం తీర్పు రావడం పట్ల గురువారం తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో ఇందిరానగర్ యూత్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం యూత్ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వర్గీకరణ కోసం అనేక పోరాటాలు, ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఎంతోమంది ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దళిత వర్గాల అభ్యున్నత కోసం ఎస్సీ వర్గీకరణ తీర్పు అనుకూలంగా రావడం సంతోష కరమన్నారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘసాని శ్రీహరి, మాజీ జెడ్పిటిసి కంచిపోగు వెంకటేశ్వర్లు,బంక రాము, తడిక మల్ల పుల్లయ్య,

చాపలమడుగు లాజర్, గ్రామ పెద్దలు యలమంద, సిహెచ్ వెంకటేశ్వర్లు, సిహెచ్ రాజేష్,ఎస్ ప్రవీణ్, టీ నాగరాజు, సిహెచ్ రామకృష్ణ , ఎం చందు, ఎం చింటూ, టి శ్రీను, బి నవీన్, అబ్రహం, ఎస్ ప్రసాద్, ఎస్ జమలయ్య, కె సాయి భాను, ఎస్ భాస్కర్ రావు, సిహెచ్ సాయి, డి సుకుమార్, ఎం రవి, సిహెచ్ కృష్ణ, డి శ్రీను, మోతే బాలకృష్ణ, సంఘసాని శ్రీను, బంక యాకోబు, నాంద్రు బాబురావు, తడికమళ్ళ నరసింహారావు, చెన్నూరి అశోక్, తడికమల రాఘవులు, బంక నాగేశ్వరరావు, కంచపోగు నాగేశ్వరరావు, కంచపు కిషోర్, కర్ణ కంటి జానీ, కాంపల్లి ఆదాం, మొండితోక అనిల్, కే మురళి, సిహెచ్ నరేష్, కోట వంశీ, సంఘసాని సామేలు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి ధన్యవాదములు

**30 సంవత్సరాల కల సాకారం చేసుకున్న మందకృష్ణ గారికి అభినందనలు**

**ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ప్రధాన మోదీ గారికి ధన్యవాదాలు తెలిపిన భారతీయ జనతా పార్టీ నాయకుడు కుమ్మరి మహేష్**



**సీకే న్యూస్ :**సుదీర్ఘ కాలంగా న్యాయపరమైన చిక్కులతో అర్ధాంతరంగా నిలిచిపోయినటువంటి వర్గీకరణ అంశాన్ని గత 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమముతో, జాతిని చైతన్యం చేస్తూ ఉద్యమాలతో కార్యక్రమాలు చేపట్టి అనగారిన వర్గాల అభ్యున్నతి పూర్తిస్థాయిలో జరగాలంటే .... దళిత జాతి కేవలం ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ జరిగినప్పుడే మాదిగ ఉపకులాలకు, మాదిగ జాతికి పూర్తిస్థాయిలో వర్గీకరణ ఫలితాలు అద్భుతాయని బలంగా నమ్మి ఆకాంక్షించి ఆ దిశగా పోరాటాలు ఎమ్మార్పీఎస్ చేసింది.ఎంతోమంది రాజకీయ నాయకులను పార్టీలను ఒప్పించి వర్గీకరణకు అనుకునగా ఒప్పించిన విజయుడు మందకృష్ణ మాదిగ 2023 ఎన్నికలలో హైదరాబాద్ నిజాం గ్రౌండ్ వేదికగా మాదిగల ఆత్మగౌరవ సభలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని ఎస్సీ వర్గీకరణకు ఉన్న న్యాయపరమైనటువంటి చిక్కులను తొలగించేందుకు మాదిగలకు అండగా పెద్దన్నగా ఉంటానని హామీ ఇచ్చారు. వర్గీకరణ పోరాటంలో ఒక కార్యకర్తగా మందకృష్ణగారి వెంట ఉంటానని హామీ ఇచ్చారు. వర్గీకరణ బాధ్యత నా భుజాన వేసుకుంటానని ఒక కార్యకర్తగా మీతో కలిసి పని చేస్తానని చెప్పిన వెంటనే సుప్రీంకోర్టులో వర్గీకరణ అంశాన్ని సాదించేందుకు లీగల్ అడ్వైసరి కమిటీ ఏర్పాటు చేసి వర్గీకరణ నిర్ణయం తొందరగా పూర్తి అయ్యేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు,అందుకు అనుకూలంగా ఈరోజు 7గురు న్యాయమూర్తులు గల ధర్మసనంలో 6 మంది న్యాయమూర్తులు అనుకూలంగా మాట్లాడి ఎస్సీ వర్గీకరణ అంశం న్యాయం అని ఈ అంశం లో మార్పులకు చేర్పులకి తిరిగి రాష్ట్రలకే హక్కులు కల్పిస్తూ తీర్పు వెలువడింది...... ఎన్నోఏండ్ల కల సాకరనికి కృషిచేసినందుకు ప్రధాని మోదీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు కుమ్మరి మహేష్

# సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మక తీర్పు







**సీకే న్యూస్ చేగుంట ఆగస్టు 01 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండల్ కేంద్రంలో శుక్రవారం నాడు ఏబిసిడి వర్గర్ణ సాధించుకున్న శుభ సందర్భంలో విజయోత్సవం చేగుంట మండల్ వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ వాటి అనుబంధ సంఘాలు పాల్గొనడం జరిగింది శ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ అన్నగారి సుదీర్ఘముల పోరాటం ఫలితం నేడు సాధించుకున్నాం ఇ%శీ%దుకు కారకులైన గౌరవ భారత ప్రాధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు.

మందకృష్ణ మాదిగ అన్న కి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాం. ఇందులో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ,ఉపాధ్యక్షులు లీల రాములు మాదిగ,సలహాదారులు కోనమండ శంకర్ మాదిగ,కార్యదర్శి గూని శ్రీను మాదిగ జిల్లా సీనియర్ నాయకులు కుక్కునూరు స్వామి మాదిగ,పట్నం బాల నరసింహులు మాదిగ,వరిగంటి అశోక్ మాదిగ మండల కోశాధికారి సాయి బాబా మాదిగ,మైలారం రామచంద్రం,అవిన్ మాదిగ,గామరియు బిజెపి చేగుంట మండల అధ్యక్షులు భూపాల్ గారు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది ఇందులో పాల్గొన్న వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక సామాజిక ఉద్యమ నమస్కారాలతో మీ కొలుపుల రామస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు తెలియజేయడం జరిగింది

జై మాదిగ జై మందకృష్ణ మాదిగ

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- **సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పది**
- **మాజీ తాజా జెడ్పీటీసీ సభ్యులు వెంకటే రాంరెడ్డి**




**సి కే న్యూస్ : ఆగస్టు 1:**ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని మధుర పుర్ గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 13 సంవత్సరాలు సుదీర్యకాలం పనిచేసిన ఉపాధ్యాయులను సన్మానించడం చాలా గౌరవంగా ఉంది అనీ మా గ్రామంలో 10 మంది ఉపాధ్యాయలు బదిలీపై వెళుతున్న వారందరికీ వీడ్కోలు చెబుతూ నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఆహ్వానిస్తున్నాం.పనిచేస్తు బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులను ఫరూఖ్ నగర్ మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు వెంకట్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ శివ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానపాధ్యాయురాలు సునీత, గ్రామస్థులు విఠల్ ,పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ నాయకుల విజయోత్సవ సంబరాలు







**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఆగస్ట్ 1 :**రాష్ట్రాల వారీగా ఎస్సీల వర్గీకరణ అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టులో అనుకూలంగా తీర్పు వచ్చిన సందర్భంగా చౌటుప్పల్ మండలంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ తీసి వ్యవస్థాపకులు సామాజిక ఉద్యమ నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకాయలు పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మందకృష్ణ మాదిగ అని ఇలాంటి వ్యక్తి మాదిగ జాతిలో పుట్టడం మాదిగ జాతికే ఒక గొప్ప వరమని అన్నారు. వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచందర్, బోయ దేవేందర్.. ఊదరి వెంకటేష్ మహాజన్ ఉదిరి నరసింహ. సుక్క అర్జున్. బక్క శ్రీనాథ్, చింతల సాయిలు, ఉదరి నరసింహ ఆరుట్ల లింగస్వామి. దొనకొండ కృష్ణ, ఉదరి శ్రీనివాస్ ఉదిరి నరసింహ, ఎర్ర శంకర్ బద్రి బాలరాజు, బద్రి గాలయ్య ఉదరి ఉపేందర్. ఊదరి శ్రీకాంత్, బోదుల గణేష్ . ఎర్ర పెంటయ్య గ్యార సుధాకర్. ఆరుట్ల యాదగిరి, దర్శనం నరసింహులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పు చరిత్రాత్మక తీర్పు

- **బుడ్డ భాగ్యరాజ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు**



**సీ కే న్యూస్ చేగుంట ఆగస్టు 01 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నాము

ది అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగింది.

మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్

ది మెదక్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నామని, అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని కాంగ్రెస్ మెదక్ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణతో ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం ఎంతో కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్గానికి శుభాభివందనలు తెలిపారు.

# హోమియోపతి పీజీ పరీక్షల్లో సత్తా చాటిన ఎమ్మిగనూరు సర్ల కావ్యశ్రీ...

- **అభినందించిన తల్లిదండ్రులు, ప్రజలు.**



**ఎమ్మిగనూరు టౌన్, సి కె న్యూస్ :**ఇటీవల జరిగిన ఆల్ ఇండియా పీజీ ఆయుష్ హోమియోపతి పీజీ పరీక్షల్లో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన సర్ల కావ్యశ్రీ సత్తా చాటడంతో తల్లిదండ్రులతో పాటు స్థానిక ప్రజలు హర్షించారు. గురువారం పట్టణంలోని హెచ్.బి.ఎస్ కాలనీలో గల విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హోమియపతి పీజీ పరీక్షల్లో సత్తా చాటి ఆల్ ఇండియా స్థాయిలో 119 ర్యాంకును సాధించి ఏపీ స్టేట్ లో టాపర్ గా నిలవడంతో కావ్యశ్రీ ని తల్లితండ్రులు మోహన్, ఉషాపరిమళ తో పాటు కుటుంబ సభ్యులు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కావ్యశ్రీ టెన్త్ ఇంటర్లో టాపర్ గా నిలవడమే కాకుండా నీట్ %ళిఖ+ెి% ద్వార బయర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ విభాగంలో శంషాబాద్ జిమ్స్ యూనివర్సిటీలో టాపర్ గా నిలిచిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సూర్యబాబు, రాధ, తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## ఇవి తిన్నారా.. మీ వయస్సు పదేళ్లు తగ్గిపోతది..

యవ్వనంగా ఉండాలని ఇప్పుడూ అందరు కోరుకుంటున్నారు. చాలా రకాల ఆయిల్స్, క్రీమ్స్ వాడుతుంటారు. కానీ యవ్వనంగా కనిపించాలంటే మేకప్, క్రీమ్స్ వంటివి కాకుండా సహజ సౌందర్యాన్ని పొందడానికి కొన్ని మార్గాలు ఉంటాయి. కొన్ని ప్రత్యేకమైన కూరగాయలు, పండ్లు చర్మాన్ని 10 సంవత్సరాల కంటే యవ్వనంగా ఉంచేలా తయారుచేస్తుంది. అయితే ఆ ఆహార పదార్థాల వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

మగవారు, ఆడవారు అనే తేడా లేకుండా తాము యవ్వనంగా, ఫిట్ గా, వయసు పెరుగుతున్నా కూడా అందంగా, చిన్న వయసుగానే కనిపించాలని ఆశిస్తున్నారు. ఈ తరుణంలో చాలా రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. చర్మాన్ని సంరక్షించుకునేందుకు మార్కెట్లో లభించే రకరకాల ప్రొడక్ట్స్‌ను వాడుతున్నారు. ముఖంపై మచ్చలు, మొటిమలు, వృద్ధాప్య సంకేతాలు, ముడతలు వంటివి త్వరగా రాకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంటారు. తరచూ సమతుల ఆహారం తీసుకోవడం. పండ్లు తినడం వంటివి చేయడం వల్ల చర్మం తరచూ కాంతివంతంగా ఉంటుంది. ఆరోగ్యంతో పాటు, చర్మం అందంగా మెరిసిపోవాలని ఆశపడుతుంటారు. ఇలా కేవలం ఆడవారు మాత్రమే కాదు, మగవాళ్లలో కూడా ఇలా ఉండాలనే పోటీ పెరిగిపోయింది. అయితే తరచూ కొన్ని ఫుడ్స్ తీసుకోవడం వల్ల ఏకంగా 10 సంవత్సరాల వయస్సు తక్కువగా కనిపిస్తారు.

**నెయ్యి:** తరచూ ఆహారంలో భాగంగా నెయ్యిని తీసుకోవడం వల్ల చర్మాన్ని డిటాక్స్ చేసి ముఖంపై గ్లో పెంచుతుంది. అంతేకాదు ముడతలు, వృద్ధాప్య సంకేతాలను కూడా తగ్గిస్తుంది. అందువల్ల రోజుకు 1 స్పూన్ నెయ్యిని తీసుకోవడం మంచిది.

**బ్లూబెర్రీస్:** బ్లూబెర్రీస్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్య లక్షణాలను తగ్గిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి, ఈలు యాంటీ ఏజింగ్‌గా పని చేస్తాయి.

ఆకు కూరలు: ఆహారంలో భాగంగా ఎక్కువ శాతం ఆకుకూరలను తీసుకోవడం వల్ల ఆరోగ్యంతో పాటు అందానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. ఆకుకూరలను తీసుకోవడం వల్ల వృద్ధాప్య లక్షణాలు తగ్గించుకోవచ్చు. వీటిలో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు, బీటా కెరోటిన్ వంటివి చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు సహాయపడతాయి.

**అవకాడో:** పండ్లలో ఖరీదైన పండైన అవకాడోతో చర్మానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అవకాడోలో ఉండే విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, విటమిన్ ఈ, బి,ఏ వంటివి యాంటీ ఏజింగ్ లక్షణాలుగా పని చేసి తక్కువ వయసున్న వారిలా కనిపించేలా చేస్తాయి.

## నేరేడు పండు ప్రయోజనాల్లో మెండు.. తెలిస్తే వదిలిపెట్టరు!

### మధుమేహులకు మేలు చేసే పండు ఇది

### ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ లభ్యం

### జీర్ణప్రక్రియ, గుండె పనితీరును పెంచుతుంది



వర్షాకాలంలో విరివిగా, చౌకగా లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. దీన్నే జామూన్ అని కూడా అంటారు. నల్లగా, నిగనిగలాడుతూ కనిపించే ఇవి రుచిలో అద్భుతంగా ఉంటాయి. రుచిలోనే కాదు పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. ఏటా కనీసం ఓ రెండు నేరేడు పండ్లు అయినా తినాలని, దీనివల్ల కాలేయ శుద్ధి జరుగుతుందని పెద్దలు కూడా చెబుతుంటారు. అసలు నేరేడు పండ్లలో ప్రయోజనాలు గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండలేరు. ఈ పండ్లలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కనుక మధుమేహులతోపాటు అందరూ హ్యాపీగా తినేయవచ్చు. ఇవి మధురంగానే ఉన్నప్పటికీ రక్తంలోకి చక్కెరలు వెంటనే విడుదల కావు. నిదానంగా విడుదల అవ్వడం వల్ల బ్లడ్ షుగర్ పెరగదు.

జామూన్ లో ఉండే జాంబోలిన్, ఎల్లాజిక్ యాసిడ్ ఇన్సులిన్ సెన్సిటివీని పెంచి బ్లడ్ షుగర్ ను నియంత్రిస్తాయి. టైప్ 1తోపాటు, టైప్2 దయాబెటిస్ కంట్రోల్ చేయడానికి ఇది మంచి పండు. జామూన్ లో యాంటీ ఆక్సిడెంట్లు అయిన యాంథోసియానిన్స్ ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో ఇది సాయపడుతుంది. ఆక్సిడేటెవ్ స్ట్రెస్, ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

జామూన్ పాంక్రియాస్ ను స్టిమ్యులేట్ చేసి మరింత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేస్తుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. బ్లడ్ షుగర్ నియంత్రణకు ఇన్సులిన్ కీలకంగా పనిచేస్తుంది.

జామూన్ లోని బయో యాక్టివ్ కాంపౌండ్లు.. మధుమేహం కారణంగా తలెత్తే డయాబెటిక్ నెఫ్రోపతీ, డయాబెటిక్ రెటీనోపతి, న్యూరోపతి సమస్యల నియంత్రణకు సాయపడతాయి.

నేరేడు పండ్లలో జీర్ణప్రక్రియ సామర్థ్యాలను పెంచే గుణాలు ఉన్నాయి. కనుక జీర్ణ సంబంధ సమస్యలు ఉన్న వారు దీన్ని తినాలి.

వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలోనూ జామూన్ సాయపడుతుంది. ఎందుకుంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సీ కూడా లభిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

జామూన్ లో కేలరీలు చాలా తక్కువ. కనుక బరువు పెరగరు. పైగా బరువు తగ్గించుకోవాలని అనుకునేవారికి ఇదొక ఆప్షన్.

యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ ఉండడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గించి, గుండెకు మేలు చేస్తుంది.

## గుండెపోటుకు ముఖ్య కారణం ఇదేనట..! తాజా అధ్యయనంలో వెల్లడి

### ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం రీసెర్చ్

### 930 మంది హృద్రోగ బాధితులను పరిశీలించి రిపోర్ట్

### అందులో 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు వెల్లడి



గుండెపోటు మరణాలతో పాటు హృద్రోగ సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులలో చేరే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలిపోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం చేసిన పరిశోధనలో గుండెపోటుకు ప్రధాన కారణం ఒత్తిడేనని తేలింది. తాజాగా జరిగిన ఈ పరిశోధనా ఫలితాలను ఇండియన్ హార్ట్ జర్నల్ ప్రచురించింది.

హృద్రోగ సమస్యలతో ఆసుపత్రిలో చేరిన రోగులపై జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం అధ్యయనం చేసింది. తీవ్రమైన, స్వల్ప గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన 903 మంది రోగుల ఆరోగ్య పరిస్థితిని నెల రోజుల పాటు శాస్త్రీయ పద్ధతిలో వైద్యులు పరిశీలించారు. రోగులలో మొత్తం 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు తేలిందని చెప్పారు. వారిలో కొంతమంది అధిక ఒత్తిడితో మరికొందరు స్వల్ప స్థాయి ఒత్తిడితో బాధపడుతున్నారని తేల్చారు. మరీ ముఖ్యంగా ఒత్తిడితో బాధపడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉందని వివరించారు.

మారుతున్న జీవనశైలి వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా చాలామంది ఒత్తిడితో బాధపడుతున్నారని, ఈ ఒత్తిడి గుండెపోటుకు దారితీస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ మోహిత్ గుప్తా వెల్లడించారు. గుండె పనితీరుపై ఒత్తిడి తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆయన వివరించారు. ఆసుపత్రిలో చేరిన రోగులలో ఎక్కువ మంది అక్యూట్ మయోకార్డియల్ ఇన్ఫారెక్షన్ (తీవ్రమైన గుండెపోటు)కు గురైనట్లు చెప్పారు.

ఇందులో 53 శాతం సివియర్ హార్ట్ ఎటాక్‌కు గురికాగా, 38 శాతం ఓ మోస్తరు గుండెపోటుకు గురైనట్లు పేర్కొంది. ఒత్తిడికి తద్వారా హృద్రోగ సమస్యలు పెరగడానికి ధూమపానం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, బీపీ, ఇన్సులిన్ తగ్గడం తదితర కారణమని ప్రొఫెసర్ డాక్టర్ మోహిత్ గుప్తా వివరించారు.

## ఈ సంకేతాలు ఉంటే.. మీరు ఆరోగ్యంగా ఉన్నట్టే

### ఉదయం నిద్ర లేవగానే ఉల్లాసంగా అనిపించాలి

### భారంగా, బద్ధకంగా, అలసటగా ఉండకూడదు

### కురులు, కంటి సమస్యలు కనిపించకూడదు

### నెలవారీ రుతుక్రమం సరైన సమయానికి రావాలి



నిజంగా మనం ఆరోగ్యంగా ఉన్నామా? లేదా? ఎవరికి వారే దీన్ని తెలుసుకోవచ్చు. మనం ఎంత ఆరోగ్యవంతులమో మన శరీరమే చెబుతుంటుంది. ఆ సంకేతాలను పట్టుకుంటే చాలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సంకేతాల ఆధారంగా అవసరమైతే జీవనశైలి, ఆహారంలో మార్పులు చేసుకోవచ్చు.

చక్కని ఆరోగ్యానికి మంచి నిద్ర ఎంతో అవసరం. మంచి నిద్ర అంటే.. ఉదయం లేచిన తర్వాత నీరసంగా, అలసటగా, బద్ధకంగా, అశక్తంగా అనిపించకూడదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఉల్లాసంగా, ఎంతో హాయిగా ఉండాలి. అలా అనిపిస్తే నిద్ర సైకిల్ మెరుగ్గా ఉన్నట్టు అర్థం. తగినంత సమయం నిద్ర పోతున్నారని అర్థం. ఉదయం లేచిన తర్వాత ఉల్లాసంగా లేకపోతే, తగినంత సమయం నిద్ర పోతున్నదీ, లేనిదీ గమనించుకోవాలి. తగినంత సమయం నిద్రించినా కానీ, అసలటగా, మగతగా అనిపిస్తుంటే శారీరక శ్రమ, పోషకాహారం లోపించినట్టు అర్థం చేసుకోవచ్చు.

శిరోజాల సమస్యలు నేటి తరంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. అవి జన్యు సంబంధితం అని అనుకుంటుంటారు. కాలుష్యం అని భావిస్తుంటారు. పోషకాహారం లోపించినా, ఒత్తిడి ఎక్కువైనా శిరోజాలు రాలిపోతాయని గుర్తు పెట్టుకోవాలి. మీ శిరోజాలు ఆరోగ్యంగా ఉండి, జుట్టు రాలే సమస్య లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టే. శరీరం నుంచి వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు పోతాయి. మూత్రం రంగు స్పష్టంగా ఉంటే శరీరంలో నీటి పరిమాణం తగినంత ఉన్నట్టుగా అర్థం చేసుకోవాలి. డీటాక్సిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతుందని అర్థం. మూత్రం లేత పసుపు లేదా పారదర్శక రంగు కాకుండా మరీ ముదురు పసుపు, ఇతర రంగుల్లో వస్తుంటే అనారోగ్య సమస్యలకు సూచికగా భావించొచ్చు.

రోజువారీ మల విసర్జన సాఫీగా సాగిపోవాలి. ఈ కార్యక్రమం కోసం కష్టపడకూడదు. దానంతట అదే సంకేతం వచ్చి, విసర్జనకు వెళ్లేట్టు ఉండాలి. ఏరోజుకారోజు పెద్ద పేగు నుంచి మలం మలాశయంలోకి వచ్చి విసర్జితం అవుతుంటే.. జీర్ణ వ్యవస్థ క్రియలు సాఫీగా సాగిపోతాయి. లేదంటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ తదితర సమస్యలు వేధిస్తాయి.

రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకుంటూ.. వ్యాయామం కూడా చేసుకుంటూ ఉంటే, ఆ సమయంలో నొప్పులు, ఇతర ఇబ్బందులు లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టు భావించొచ్చు. నోటి ఆరోగ్యం కూడా మొత్తం ఆరోగ్యంలో భాగం. నోటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండకూడదు. రోజులో రెండు సార్లు బ్రష్ చేసి, గార్గిలింగ్ చేసే వారికి ఈ సమస్యలు రావు. మహిళల్లో రుతుసరి (రుతు చక్రం) నెలవారీ క్రమం తప్పకుండా ఒకే సమయానికి వస్తుంటే వారు ఆరోగ్యంగా ఉన్నట్టుగానే భావించొచ్చు. రోజువారీ ప్రాణాయామం లేదా యోగా లేదా వాకింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేసే క్రమం తప్పని అలవాటు ఉన్నవారు కూడా ఆరోగ్యంవంతులుగానే భావించొచ్చు. కళ్లు పొడిబారిపోవడం, కళ్లు ఎర్రబడడం, లేదా కంటి దురదలు వంటి సమస్యలు లేకపోతే కంటి ఆరోగ్యం సరిగ్గానే ఉన్నట్టు భావించాలి.

ఒక వయసు అంటే 40 ఏళ్లు దాటిన వారిలో మోకాలు, ఇతర కీళ్ల సమస్యలు కనిపించొచ్చు. కానీ, సమతులాహారం తీసుకుంటే, శారీరక, కండరాలు బలోపేతం అయ్యే వ్యాయామాలు చేస్తే ఇవి ఉండవు.

# రెజీనా స్టైలిష్ లుక్ కుర్రాళ్లలో కాక పుట్టించేలా!



చెన్నై సోయగం రెజీనా సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కొంగొత్తగా కుర్రాళ్లని ఆకర్షిస్తుంటుంది. ఫ్యాషన్ ఎంపికల్లో తనదైన మార్క్ తప్పనిసరని ప్రూవ్ చేసిన సంద ర్భాలెన్నో. తమిళ సోయగాల్లో తానో స్పెషల్ గా ఫోకస్ అవుతుంది. బేసిక్ గా కోలీవుడ్ భామలు గ్లామర్ షోకి కొన్ని పరిమితలంటూ మెయింటెన్ చేస్తుంటారు. కానీ రెజీనా మాత్రం ఆ విషయంలో బాలీవుడ్ భామలకే ధీటుగా నిలుస్తుంది. ఆరంభంలో మడికట్టి కూర్చున్నా! కాలక్రమంలో ట్రెండ్ ని ఫాలో అవుతూ డిజైనర్ దుస్తుల్లో ట్రెండ్ నే సృష్టించే స్థాయికి ఎదిగింది. చేతిలో సక్సెస్ లున్నా లేకపోయినా ఇప్పటికీ మార్కెట్ లో బ్రాండ్ గా కొనసాగుతుందంటే?ఆ క్వాలిటీ కూడా ఓ కారణంగా చెప్పొచ్చు. తాజాగా మరో ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా బ్లూ అండ్ వైట్ కాంబినేషన్ లో అమ్మడి స్టైలిష్ లుక్ ఇంట్రెస్టింగ్. అమ్మడు టాప్ టూ బాటమ్ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ మరింత స్టైలిష్ గా తీర్చిదిద్దాయి. హైహీల్స్ ని తలపించేలా షూస్ ధరించింది. నడి నెత్తిన స్పాట్ లైట్..బ్యాక్ గ్రౌండ్ బ్యూటీ ప్రతీది రెజీనా బ్యూటీని ఫోకస్ చేస్తున్నాయి. వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులు నెట్టింట వైరల్ గా మారాయి. %-%వాట్ ఈజ్ యుర్ టైప్%-% అంటూ ఫోటోని ఉద్దేశించి ఓ క్యాప్షన్ కూడా పోస్ట్ చేసింది. దీంతో కామెంట్ బాక్సులో నెటి జనుల పోస్టులు అంతే ఇంట్రెస్టింగ్ గా కనిపిస్తున్నాయి. లుక్స్ గార్జియస్...సో బ్యూటీఫుల్ అంటూ అమ్మడి అందాన్ని పొగడ్తలతో రెట్టింపు చేసేస్తున్నారు. ఇక రెజీనా సినిమాల సంగతి చూస్తే జయాపజయాలతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది.

## ప్రతి ఫ్రేమ్‌లో రష్మీ గౌతమ్ ఆకర్షణ



## రుహానీ శర్మ మెస్మరైజింగ్ ఫోటోషూట్



# అంజలికి అదృష్టం కలిసి వస్తుందా..?



2006 లో ఫోటో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన రాజోలు అమ్మాయి అంజలి ఆ సినిమా తర్వాత తమిళంలో వరుస సినిమాలు చేసి మెప్పించింది. తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో నటించిన తర్వాత మళ్లీ 2013లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో తెలుగులో చేసింది. ఆ సినిమాలో సీత పాత్రకు అంజలి అభినయం ప్రేక్షకులను బాగా మెప్పించింది. ఆ తర్వాత రవితేజ బలుపు చేసిన అంజలి ఆ సినిమాతో కూడా హిట్ అందుకుంది. తెలుగులో చేస్తూనే తమిళంలో కూడా నటిస్తూ వచ్చింది అంజలి. 2014లో గీతాంజలి సినిమాలో నటించిన అంజలి ఆ సినిమాతో హిట్ అందుకుంది. అంతకుముందు మసాలా మూవీలో కూడా చేసింది. తెలుగులో స్పెషల్ సాంగ్స్ లో కూడా చేస్తూ వచ్చిన అంజలి లేటెస్ట్ గా గీతాంజలి మళ్లీ వచ్చిందితో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 10 ఏళ్ల క్రితం వచ్చిన గీతాంజలి సినిమాకు సీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. కోనా వెంకట్ నిర్మించిన ఈ సినిమాలో అందులో నటించిన వారంతా ఈ సినిమాలో ఉన్నారు. ఈ సినిమా ప్రచార చిత్రాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ సినిమాపై అంజలి భారీ హోప్స్ పెట్టుకుంది. అంజలి నటించిన 50వ సినిమాగా గీతాంజలి మళ్లీ వచ్చింది క్రేజ్ తెచ్చుకుంది.అయితే ఈ సినిమాతో పాటుగా విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో కూడా ఛాన్స్ అందుకుంది అంజలి. ఆ సినిమాతో కూడా అమ్మడు మరోసారి ప్రేక్షకుల దగ్గరకు చేరే అవకాశం ఉంటుంది. వీటితో పాటుగా రాం చరణ్ గేమ్ చేంజర్ లో కూడా అంజలి ఛాన్స్ అందుకుంది. తెలుగు అమ్మాయిగా ముందు తమిళంలో సత్తా చాటిన అంజలి మళ్లీ ఇప్పుడు వరుస తెలుగు సినిమాలతో తిరిగి ఫాం లోకి వస్తుంది. తనదైన శైలిలో నటిస్తూ మెప్పిస్తున్న అంజలి సరైన సినిమా పడితే మళ్లీ తన సత్తా చాటుతుందని ప్రూవ్ చేస్తుంది. మరి రాబోతున్న అంజలి సినిమాలు ఆమె కెరీర్ కు ఎంత హెల్ప్ అవుతాయన్నది చూడాలి. హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో ఎంటర్టైనర్ గా రాబోతున్న గీతాంజలి మళ్లీ వచ్చింది సినిమా మరోసారి ప్రేక్షకులను నవ్విస్తూ భయపెట్టించేందుకు వస్తుంది. ఈ సినిమా ట్రైలర్ తోనే సినిమాపై హైప్ ఏర్పడేలా చేశారు మేకర్స్. గీతాంజలి హిట్ అంజలి కెరీర్ కి హెల్ప్ అవ్వగా 10 ఏళ్ల తర్వాత గీతాంజలి మళ్లీ వచ్చింది ఈ సీక్వెల్ మరోసారి అంజలికి బూస్టింగ్ ఇస్తుందేమో చూడాలి.